RNI-APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి


ఆధ్యాత్మిక న్యూస్ పేపర్



Editor : S.NAGESWARAO (Jeevan)

A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 11 | సంచిక : 2 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 ఫిబ్రవరి | పేజీలు : 4 | వెల : అమూల్యం.






# చిన్న పాలా!

## బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు



ఈ గొప్ప దైవజనుని యొక్క సంపూర్ణ జీవిత సాక్ష్యమును సీరియల్ ప్రకారం పాఠకులైన మీకందించి, మీ అందరికి పురిగొల్పును, ప్రోత్సాహమును అందించుటకు మేము చేయుచున్న ప్రయత్నం కొరకు దయతో ప్రార్థించండి.

మిగతా భాగం 3వ పేజీలో...

# ఫిబ్రవరి మాసమందు మా ద్వారా ప్రభువు ఘనముగా జరిగించిన పరిచర్యలు

### ఘనంగా సంఘ క్షేమాభివృద్ధి కూడికలో

## వృద్ధుడైన సేవకునికి ఘన సన్మానం

**విశాఖ, న్యూస్‌లింక్ : ఫిబ్రవరి 13వ** తేదిన సాయంత్రం బేతేల్ మినిస్ట్రీస్ బృందము వారు చింతలూరు అనే గ్రామమును దర్శించి ఆ గ్రామములో యేసుక్రీస్తు ప్రార్థన మందిరములో సంఘ క్షేమాభివృద్ధి కూడికలో పాల్గొన్న సంఘ సభ్యుల మధ్యలో "యంగ్ రివైవల్స్ టీమ్" వారు పాటలు పాడగా, దైవజనులు సుకుమార్ గారు ఆరాధనలోకి నడిపించారు. బ్రదర్ సందీప్ గారు సంఘం ఏ విధముగా ఆశీర్వాదాలు పొందాలో చెప్పి సంఘమంతా ఆశీర్వదించబడేటట్లు ప్రోత్సాహించారు. దైవజనులు జీవన్ గారు ఆవాక్య భాగమును మరింత బలపరచి, సంఘానికి మీ కుటుంబాలన్ని రావాలని, అలా రావాలంటే ప్రార్థించి, ప్రయత్నించి, ఫలితాన్ని పొందాలని పురిగొల్పారు.

స్థానిక సేవకులు పాస్టర్. యోసేపు గారు వృద్ధులు అయినప్పటికి చక్కని పరిచర్య చేస్తున్నారని,








(మిగతా భాగం 2వ పేజీలో...)

### దేవునికి మహిమకరముగా జరిగిన

## 4 మండలాల సేవకుల సదస్సు

**విశాఖ, న్యూస్‌లింక్ : ఫిబ్రవరి 14 వ** తేది ఉదయం **"4 మండలాల సేవకుల సదస్సు"** దేవునికి మహిమకరముగాను, సేవకులకు ఆశీర్వాదకరముగాను జరిగింది. 4మండలాల సేవకుల సదస్సులో బ్రదర్. సందీప్ గారు సేవకులను ప్రోత్సహిస్తూ చక్కని వాక్యమును అందించగా, దైవజనులు. జీవన్ గారు సేవకుడు ప్రపంచములో అన్ని రకాల వృత్తులను జరిగించగల సమర్థతను దేవుడు సేవకుడికి మాత్రమే ఇచ్చాడని పురిగొల్పే అద్భుత వర్తమానమును అందించడమైనది.

**పాస్టర్. యోసేపు గారికి తన సంఘ నిర్మాణమునకు అవసరమైన సిమ్మెంటు బస్తాలకు అవసరమైన ధనాన్ని అందజేయడమైనది.**



దైవజనుని సన్మానిస్తున్న దృశ్యం



ప్రభు బల్ల సామాగ్రి అందించుట



వాక్యము అందిస్తున్న దృశ్యం

వడ్డాది పరిచర ప్రాంతాలలో ప్రప్రథమముగా పరిచర్యను గత 25 సంవత్సరాల క్రితమే ప్రారంభించి ఇప్పటికే అనేకమైన సంఘాలను స్థాపించి, వందలాది

(మిగతా భాగం 2వ పేజీలో...)

### ఘనముగాజరిగిన

## సంఘ క్షేమాభివృద్ధి కూడిక

**కొట్నబిల్లి, న్యూస్‌లింక్ : ఫిబ్రవరి 14 వ** తేది సాయంత్రం కొట్నబిల్లి అనే ప్రాంతములో సేవ జరిగిస్తున్న సేవకుడు డేవిడ్ గారి ద్వారా **"సంఘ క్షేమాభివృద్ధి కూడిక"** ఘనముగా జరిగింది. దైవజనులు సుకుమార్ గారు ఆరాధన చేయగా, బ్రదర్. సందీప్ గారు ఆశీర్వదించబడుటకు కావల్సిన సూత్రాలు, అలాగే దైవజనులు జీవన్ గారు రెండంతలుగా దీవించబడుటకు ప్రార్థించి, ప్రభువు చిత్తాను సారముగా జీవించాలని, జీవించి రెండంతలుగా దీవించబడాలని తెలియజేసారు.

అనంతరం చుట్టుప్రక్కల 5 ప్రాంతాలలో ప్రజలకు సువార్త ప్రకటిస్తూ సేవను జరిగిస్తున్న సేవకున్ని, సేవకురాలిని పూలవూల, సాలువాతో సన్మానించారు.

ఈ పరిచర్య కొరకు దయతో ప్రార్థించండి.



## దయతో ప్రార్థించండి

- GOSPEL MINISTRY (ఆత్మలను రక్షించే పరిచర్య)
- JESUS COMFORT HOME (పేద. అనాధ పిల్లల ఆశ్రమం)
- BETHEL CHURCH (సంఘ పరిచర్య)
- REAL CHRISTIAN FAMILY (మంత్లీ న్యూస్ పేపర్ పరిచర్య)
- BIBLE BOOK SHOWROOM (క్రిస్టియన్ లిటరేచర్ పరిచర్య)
- FOOT PATH MINISTRY (అనాధలకు ఆహార పంపిణి పరిచర్య)
- PASTORS SUPPORT MINISTRY (సేవకులకు చిరు సహాయ పరిచర్య)
- JEEVANNA YOUTUBE CHANNEL (జీవన్న యూట్యూబ్ ఛానల్)
- AMMA OLDAGE HOME (నిరాశ్రయులైన వృద్ధులను పోషించుట)
- AMMA T.V. YOUTUBE CHANNEL (అమ్మ టి.వి. యూట్యూబ్ ఛానల్)
- AMMA FOUNDATION (అమ్మలాంటి అనేకులకు సహాయ పరిచర్య)
- JEEVAN CHARITABLE TRUST (సామాజిక సహాయ కార్యక్రమాల పరిచర్య)
- BETHEL JOEL BIBLE COLLEGE (క్రీస్తు కొరకు శిష్యులను సిద్ధపరిచే పరిచర్య)
- BETHEL CHURCH'S (సంఘాల స్థాపన పరిచర్య)

పై మా పరిచర్యలన్నిటి కొరకు మీ అనుదిన ప్రార్థనలో మానక జ్ఞాపకం చేసుకొంటారని

మనవి.



పాస్టర్. జీవన్ గారు

### ఫిబ్రవరి 17న ప్రోత్సాహకరముగా

## దివ్యాంగుల ఉజ్జీవ సేవకుల సదస్సు

**న్యూస్‌లింక్, తుణి :** తుని సమీప డి.పోలవరం అనే ప్రాంతములో రేమా బ్లెస్సింగ్ చర్చ్‌లో దైవజనులు సువార్త రాజు గారి నిర్వాహణలో దేవునికి మహిమకరముగాను, దివ్యాంగులైన సేవకులకు ప్రోత్సాహకరముగాను జరిగియున్నది.

ఈ కార్యక్రమములో 16 మంది దివ్యాంగులైన సేవకులు పాల్గొన్నారు. దైవజనులు సామ్యూల్ పాల్ గారు, సందీప్ గారు, జీవన్ గారు పాల్గొని దివ్యాంగులైన సేవకులను ప్రోత్సహించి పురిగొల్పే వాక్యాన్ని అందించి బలపరిచారు. దివ్యాంగులైన సేవకులకు ప్రోత్సాహకరముగా దాదాపు 21 రకాల నిత్యవసర వస్తువులు, ప్రభువు బల్లకు అవసరమైన ద్రాక్షారసం, గోధుమ పిండి, పంచదార, డాల్డాను వారికి అందజేశారు.



అంధులు, వికలాంగులైన సేవకులు సహాయమును బట్టి ఎంతో బలపడ్డామని, మా బలహీనతను మరచిపోయి మునుపటికంటె




(మిగతా భాగం 2వ పేజీలో...)

**మేలు చేయు - మేలును పొందు - మంచి విత్తు - మంచి పంట పొందు**

ఎడిటోరియల్

# నీవు కాకపోతే ఇంకెవ్వరు?

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పాఠకులకు వందనములతో వ్రాయునది. పాఠకులారా బాగున్నారా! బాగున్నారనే విశ్వసిస్తూ ప్రార్థిస్తున్నాము.

లోకములోనున్న జనాంగము శరవేగముతో కాలాన్ని ఇట్టే గడిపేస్తున్నారు. పుట్టేవారు పుడుతుంటే, చదివేవాడు చదువుతుంటే, ఉద్యోగస్తుడు ఉద్యోగం, వ్యాపారస్తుడు వ్యాపారం ఇలా ఎవరి పనులలో వారు బిజీ బిజీగా తర్వాత జీవితము ఎలా ఉంటాదో అనే ఆలోచన చెయ్యడానికి కూడా తీరిక లేనంత దౌర్భాగ్య స్థితిలో కొట్టుకుపోతుంది నేటి ఈ జనాంగము.

మరి ఇలాంటి ఈ జనాంగానికి మరణం తర్వాత ఉన్న మరొక జీవితము కోసము, నీవు కాకపోతే ఇంకెవరు చెప్తారు? "నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము" అదేనండి నశించిపోతున్న ఈ కంప్యూటర్ కాలములో కొట్టుకుపోతున్న ఈ కాలపు జనాంగానికి క్రీస్తు యేసు సువార్తను నీవు కాకపోతే ఇంకెవరు ప్రకటిస్తారు. ఓ అదా! చూద్దాములే తర్వాత అని నీ తోటివారికి సువార్త ప్రకటించకుండా వాయిదా వేస్తున్నావా? హలో! ఇప్పుడు నువ్వు చెప్పక ఎప్పుడో చెప్పాలని వాయిదా వేస్తే నువ్వు చెప్పాలనుకునేలోగా వాళ్ళు మరణిస్తే, వాళ్ళ విషయమై లెక్క అప్పగించాల్సింది వుందని మాత్రం మరచిపోకు సుమా!

దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగపరచుకొనవలెను.

జో[1]
ఎడిటర్

నెలకు ఒక మిషనరీ జీవిత చరిత్ర

# చార్లెస్ స్పర్జన్

## CHARLES SPURGEON

జననం : 19-06-1834
మరణం : 31-01-1892
స్వస్థలం : కెల్వెడాన్, ఎసెక్స్ : ఇంగ్లాండు
దర్శన స్థలము : ఇంగ్లాండు

చార్లెస్ హేర్డన్ స్పర్జన్ క్రైస్తవ సంఘ అధికారుల కుటుంబంలో జన్మించారు. అతని యొక్క సాధారణ విద్యాభ్యాసం కొంతవరకే సాగినప్పటికీ, స్పర్జన్కు పుస్తకములంటే ఎంతో మక్కువ. కాగా అతను జాన్ బన్యన్ వ్రాసిన "యాత్రికుని ప్రయాణం" ("పిల్గ్రిమ్స్ ప్రోగ్రెస్") అనే పుస్తకం పట్ల ఎంతో ఆకర్షితులయ్యారు. 1850వ సం॥ జనవరి 6 ఆదివారం రోజున స్పర్జన్ సాధారణంగా తాను హాజరయ్యే సంఘానికి యథావిధిగా బయలు దేరారు. అయితే ఒక మంచు తుఫాను రావడంతో సమీపంలో ఉన్న 'ప్రిమిటివ్ మెథడిస్ట్' యొక్క ప్రార్థనా మందిరానికి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ విని ఉపన్యాసం అతని హృదయములో బలముగా క్రియ చేయగా, అతను యేసు క్రీస్తును తన జీవితంలోనికి ఆహ్వానించారు. ఆ సంవత్సరంలోనే అతను బాప్తిస్మం తీసుకొని బాప్తిస్టు సంఘ సహవాసంలో చేరారు. అప్పటికి స్పర్జన్ వయస్సు 15 సంవత్సరాలు మాత్రమే.

అటు పిమ్మట కేంబ్రిడ్జ్‌కు వెళ్ళిన స్పర్జన్, అక్కడ ఒక చోటి నుండి మరొక చోటికి ప్రయాణిస్తూ బోధించే సంచార బోధకునిగా తన పరిచర్యను ప్రారంభించారు. 1851వ సం॥ లో అతను **వాటర్ బీచ్ బాప్తిస్టు సంఘానికి పాదిరిగా** నియమితులయ్యారు. అతను చిన్న పిల్లవాడిలా కనిపించినా అతని యొక్క ఉపన్యాసాలు మాత్రం ఎంతో పరిపక్వతను కలిగియుండేవి. అతని సామర్థ్యం మరియు వక్తగా కలిగియున్న నైపుణ్యాలు గుర్తించబడి, అతి త్వరలోనే అతను లండన్ లోని న్యూ పార్క్ స్ట్రీట్ చాపల్ లో ప్రసంగించుటకు ఆహ్వానించబడ్డారు. అతని ఉపన్యాసాలను వినుటకు వచ్చే వేలాది మంది ప్రజలకు చోటిచ్చుటకు ఏ ప్రార్థనా మందిరం కూడా సరిపోయినదిగా లేదు. కాబట్టి, ఆ సంఘం 1861వ సం॥ లో కొత్తగా నిర్మించబడిన 'మెట్రోపాలిటన్ టాబెర్నెకల్'గా మార్చబడింది. తాను మరణించేంత వరకూ అక్కడ 31 సం॥ ల పాటు వారానికి పలుమార్లు బోధిస్తూ వచ్చారు స్పర్జన్. అతని యొక్క సేవలు కేవలం క్రైస్తవ సంఘానికి మాత్రమే కాదు, పాస్టర్స్ కళాశాల, పేదవారు తల దాచుకొనుటకు వసతి గృహాలు మరియు అనాధాశ్రమాలను స్థాపించడం ద్వారా సమాజానికి కూడా సేవలందించారు.

చార్లెస్ స్పర్జన్ నిజముగా దేవుని యొక్క ఒక ప్రత్యేక సాధనం. అన్ని కోణములలోనూ క్రీస్తే కేంద్రముగా కలిగియున్న అతని జీవితం, పరిచర్య మరియు ప్రసంగాలలో సువార్తను ప్రకటించుట పట్ల అతను కలిగియున్న ఆసక్తి కనిపిస్తుంది. తన జీవితకాలంలో పది లక్షల మందికి పైగా సువార్తను ప్రకటించిన స్పర్జన్, తానుగా బాప్తిస్మము ఇచ్చిన



నూతన విశ్వాసులు 15,000 మంది వరకూ ఉంటారు. క్రైస్తవ విలువల పట్ల ఉదాసీనతను ప్రోత్సహించే ఉదారవాదం వైపు సంఘము దిగజారిపోవుటను చూచినప్పుడు, అందునిమిత్తమై సంఘమును హెచ్చరించుటకు అతను వెనుకంజ వేయక అది తన కర్తవ్యం అని భావించారు. ప్రసంగించడమే కాదు, తన ప్రసంగాలలో తాను తరచుగా ప్రస్తావించే అనేక కీర్తనలను కూడా వ్రాశారు స్పర్జన్. పరిచర్యలో ముక్కు సూటిగా వ్యవహరించుటకు అతను ప్రేరేపించబడినప్పటికీ, అన్నింటికీ పైగా అతను క్రీస్తుకు నమ్మకముగా ఉండుటకు ఎంచుకున్నారు. "ప్రిన్స్ ఆఫ్ ది ప్రీచెర్స్" (బోధకులకు రాజు) అని అతనికి తగినరీతిలో పిలువబడే స్పర్జన్, ఈ లోకములో ప్రభువుకు పానార్పణముగా పోయబడి, 1892వ సం? లో పరమునకు పయనమయ్యారు.

ప్రియమైనవారలారా, మీ జీవితము యొక్క ప్రతి కోణములోనూ సువార్తను ప్రకటించుట పట్ల ఆసక్తిని మీరు కలిగియున్నారా?

"ప్రభువా, నాకు కలిగే ప్రతి అవకాశమును కూడా సువార్తను ప్రకటించుటకు ఉపయోగించులాగున మీ సేవ పట్ల ఆసక్తితో నన్ను నింపుము. ఆమేన్!"

ఘనంగా జరిగిన

# NEW YEAR CELEBRATION-4

**2022 జనవరి 23, ఆదివారం సాయంత్రం 7 గం॥లకు న్యూఇయర్ సెలబ్రేషన్-4** దేవునికి మహిమకరముగా జరిగింది. ఈ కార్యక్రమమునకు దైవజనులు శామ్యూల్ పాల్ గారు (**Holy Spirit and Power Ministries, Founder & Director**) గారు ముఖ్య వాక్యోపదేశకులుగా విచ్చేసి పిల్లలకు బుద్ధి, జ్ఞానం దేవుని యొద్దనుండియే లభించును గనుక మీరు దేవునిని జ్ఞానము అడిగితే దేవుడు మీకు ఇస్తాడు అని పిల్లలను వాక్యము ద్వారా బలపరిచారు. ఈ కార్యక్రమమునకు శామ్యూల్ పాల్ గారి కుమారుడు స్పాన్సర్ చేసియున్నారు. దైవజనులు లాజరస్ గారు, ఎడిటర్ జీవన్ గారు మ్యాజిక్ షో ద్వారా వాక్యమును అందించారు. బేతేల్ చర్చ్ యంగ్ రివైవల్స్ సండేస్కూల్ టీచర్స్ & వాలంటీర్స్ ద్వారా పిల్లలకు యాక్షన్ సాంగ్స్ చేసి పిల్లలను ఆనందింపజేసితిరి. వచ్చిన పిల్లలందరికి శామ్యూల్ పాల్ గారి చేతుల మీద హాట్ బాక్సులు అందించి అనంతరం పిల్లలందరికి ప్రేమ విందును సిద్ధపరిచారు.




దేవునికి మహిమకరముగా జరిగిన

## 4 మండలాల సేవకుల సదస్సు

**1వ పేజీ మిగతా భాగం...**

మంది అన్యులను క్రీస్తు మార్గములోనికి సువార్త ద్వారా నడిపించిన గొప్ప సేవకుడు సీనియర్ పాస్టర్. నోవాహు గారిని దైవజనులు సుకుమార్ గారు, సందీప్ గారు, జీవన్ గారు, సేవకులందరి సమక్షములో ఘనముగా సాలువా, పుష్ప గుచ్ఛముతో సన్మానించడమైనది.

అలాగే సేవకుల సదస్సు ఏర్పాటు చేసిన సేవకులు డేవిడ్ గారు ఇప్పటి వరకు రెండు ప్రాంతాలలో పరిచర్య ప్రారంభించి, ఆ రెండు చోట్ల చర్చిలను నిర్మించి కొంతమంది అన్యజనాంగమును సంఘములకు నడిపించి పరిచర్యను జరిగిస్తున్నారు. అయితే ఇప్పటి



వరకు వీరు కమ్మల ఇంటిలోనే ఉంటున్నారు. వీరు చేస్తున్న పరిచర్యను గుర్తించి, గౌరవించి వీరిని కూడా సన్మానించి మరింత గొప్ప పరిచర్య చేయాలని ప్రోత్సహించడమైనది.

ఈ సేవకుల సదస్సు దైవజనులు నోవాహు గారి అధ్యక్షతన ఘనముగా జరిగింది. సమస్త మహిమ, ఘనత, ప్రభావములు దేవునికి కలుగును గాక.

చింతలూరు సేవకునికి

## సన్మాన ప్రోత్సాహం

**1వ పేజీ మిగతా భాగం...**

వారు చేస్తున్న పరిచర్యను బట్టి వారిని గౌరవించి దైవజనుని షాలువాతో, పూల మాలతో సత్కరించి, వారికి ఒక జత బట్టలు బహుకరించారు. ఈ సన్మానమును సేవకులు, స్థానిక సంఘము మరియు బేతేల్ బృందమువారు కలిసి జరిగించారు.

అ చర్చి చుట్టూ గోడలకు ప్లాస్టింగ్స్ అవసరత ఉందని తెలియజేయగా "అమ్మ ఫౌండేషన్" ద్వారా బ్రదర్. సందీప్ గారు, జీవన్ గారు 20 సిమ్మెంట్ బస్తాలను అందజేసి పరిచర్య మరింత అశీర్వదించ బడునట్లు ప్రోత్సహించి ప్రభువును మహిమపరచారు.

పాఠకా! మీరు కూడా దయతో ఆ పరిచర్య కొరకు ప్రార్థన చేస్తారని కోరుచున్నాము.

ఘనముగా దివ్యాంగుల

## ఉజ్జీవ సేవకుల సదస్సు

**1వ పేజీ మిగతా భాగం...**

బలముగా దూసుకుపోయే శక్తివంతమైన వర్తమానములు పొందుకొనియున్నాము అని అలాగే కొన్ని రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను పొందుకొన్నందుకు ప్రభువునకు నిండు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంతో సంతోషించి ప్రభువును మహిమపరిచారు.

పాఠకులారా! దయచేసి దివ్యాంగులైన వారు జరిగిస్తున్న పరిచర్యల కొరకు ప్రార్థించండి.




ఆ నలుగురి భారము కొరకు

## ప్రార్థించండి - ప్రోత్సహించండి - పలువురికి పంపించండి

దైవజనులు సామ్యూల్ పాల్ గారు, ఇస్సాకు గారు, సందీప్ గారు, జీవన్ గారు ఒకే లాంటి దర్శనమును, భారమును కలిగియున్నారు. వీరు నలుగురు కూడా కొంత కాలముగా దేవుని ఉన్నత పరిచర్యలో కలిసి ముందుకు సాగుచున్నారు. వీరి ద్వారా దేవుడు జరిగిస్తున్న పరిచర్యలు ఇంకను దేవునికి మహిమకరము గాను, అనేకమంది సేవకులకు ఆశీర్వాదకరము గాను జరుగునట్లు ప్రార్థించగలరని అలాగే ఇదే భారము కలిగినవారికి ఈ గొప్ప పరిచర్య భారమును, ఈ పత్రికను పంపించి, మీ వంతు సహాయ పడగలరని మనవి.

**వీరి హృదయములో దేవుడు పెట్టిన భారము :**

(1) నూతనముగా దేవుని పరిచర్య ప్రారంభించిన సేవకులకు కావలసిన ప్రోత్సాహాన్ని అందించుట.
(2) విశ్వాసులను కలిగియుండి చర్చి లేనివారికి చర్చి నిర్మించుకొనుటకు సహాయపడటం.
(3) అంధులు, వికలాంగులైన సేవకులకు వారి సేవకు కావలసిన ప్రోత్సాహం. ఆర్థికముగా వెనుకబడిన సేవకులకు అన్ని విధములుగా ప్రోత్సాహాన్ని అందిస్తూ సేవా అభివృద్ధికి కృషి చేయడం.

**గమనిక :** ఏ విదేశి సహాయముతోను కాక దేవుని కృప ద్వారా జరిగిస్తున్న పరిచర్య గనుక దయతో ప్రార్థించండి. ఈ ఉత్తమ పరిచర్యలో మీరును పాలిభాగస్తులు కాదలిస్తే, రండి మనము కట్టుటకు పూనుకొందము రండని చెప్పి యీ మంచి కార్యము చేయుటకై బలము తెచ్చుకొందుము. - నెహెమ్యా 2:20.



# చిన్న పాలా!

## బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

1వ పేజి మిగతా భాగం...

### అధ్యాయము - 1

**"దేవుడు చెప్పిన ఏ మాటయైనను నిరర్థకము కానేరదు". - లూకా 1:37.**

బాల్యంలో "చిన్నపౌలా!" అని ప్రభువు పిలిచి, "నేను నిన్ను ప్రపంచమంతటా నా సాక్షిగా వాడుకొంటాను" అని ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారికి తండ్రి ద్వారా ప్రవచనం వచ్చింది. ఆ ప్రవచనము నందు సంపూర్ణమైన విశ్వాసముంచి తమ జీవితాన్ని ప్రభువుకు ప్రతిష్ఠించుకొన్నారు. ఆ విశ్వాసముతోనే యవ్వనమందు ఎన్నడు చూచి యెరుగని యెరూషలేముకు సాహసయాత్ర చేసారు. అది వారికి ప్రభువునందు గల పరిపూర్ణ విశ్వాసానికి పరీక్ష!. సునాయాసంగా గాఢాంధ కారములోనికి అడుగుపెట్టారు. అదే వారి ద్వారా ప్రభువు జరిగించిన అద్భుత కార్యాలకు, ఆశ్చర్యకరమైన సంఘ స్థాపనలకు, అత్యంత మనోహరమైన ఆలయ నిర్మాణాలకు పునాది వేసింది. ప్రభువు ప్రేమానురాగాలను నిలువెల్లా జీర్ణింపజేసికొని రోగులకు, దీనదరిద్రులకు, దిక్కులేని అనాథలకు అండయై నిలిచారు.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఇండియాలోని అనేక రాష్ట్రాలలోను, దేశవిదేశాలలోను దేవుని రాజ్యవ్యాప్తికై ఒక ప్రభంజనమువలె దూసికొని పోయారు. ప్రభువు సెలవిచ్చిన ప్రతి పనిని వెరువక, వెనుదిరుగక ఎన్ని ఆటంకాలు కలిగినా, ఎందరు అడ్డుపడినా, పరిస్థితులు విషమించినా, ప్రభువు సమయం కొరకు ఓపికతో ఎదురుచూచి ఆ కార్యాలను సాధించారు. తోటి క్రైస్తవ యోధులనేకులకు దారి చూపారు.




దైవదర్శనానుసారియైన బిషప్‌గారు 1937 నవంబరు 1వ తేదిని నర్సాపురంలో జన్మించారు. సువార్త సేవకై వ్యాపారాన్ని తృణప్రాయంగా విడిచివేసిన దైవజనులు సుదర్శనం జోసఫ్, ఏ విధమైన ఆర్థిక సహాయం లేకుండా 12 మంది బిడ్డలను చేతులకష్టంతో పెంచి, దైవసేవకై ప్రతిషించిన ప్రార్థనాపరురాలైన మిరియమ్మగార్లు వీరికి తల్లిదండ్రులు. ఆంధ్రదేశాన్ని సువార్త గర్జనలతో ఉర్రూతలూగించిన సుప్రసిద్ధులైన అపో. పి. ఎల్. పరంజ్యోతి గారి జ్యేష్ఠపుత్రిక వీరికి దేవుడిచ్చిన సాటియైన సహాయము.

వీరిరువురు జంటనగరాల పంటపొలము లోనికి కోతయజమాని పంపిన పనివారు. అల్ప కాలములోనే అనల్పమైన పంటనుకోసి యజమాని ధాన్యాగారాన్ని నింపుటకై రేయింబవళ్ళు ప్రయాసపడుచున్న ధన్యజీవులు. ఎండవానలు లెక్కించని కర్షకులవలె, శ్రమానుభవాలనూ, దుఃఖభారాలనూ లక్ష్యపెట్టక, అపవాది ఆటంకాలను కూలగొట్టుచు, సర్వశక్తుని పై సంపూర్ణముగా దృష్టినిలిపి, విశ్వాసముతో బయలుదేరిన సువార్తవీరులు. బెత్లెహేము బావి నీటిని చేది తెచ్చిన దావీదు బలాఢ్యులవలె, 'నేను దప్పిగొనుచున్నా'ననిన ప్రభువుకు గల ఆత్మరక్షణ దాహమును తీర్చుటకై ప్రాణములను పణముగా పెట్టి బయలుదేరిన ప్రేమమూర్తులు.

వీరిరువురు అమెరికాలో ఉండి, ఉద్యోగములు చేస్తూ తూర్పుగోదావరి జిల్లా అమలాపురం అత్యద్భుతమైన సేవను జరిగించారు. తమ దశమభాగాలతో పాస్టర్లకు సహాయంచేసి, సంఘాలను స్థాపించనారంభించారు. పేదలకు విద్యా, వైద్య సదుపాయాలను అందిస్తూ, కుష్ఠరోగులను ఆదరిస్తూ, అనాథబిడ్డలకు ఆశ్రయాలు కల్పిస్తూ శక్తివంచన లేకుండా ప్రజలకు సహాయపడుచున్నారు.

అయినప్పటికి వారి హృదయంలో సువార్త వ్యాప్తి యెడల వాంఛ అనుదినము అధికమై నందున ప్రభువు వారిని దర్శించి, హైదరా బాదుకు నడిపించారు. వ్యాపారమును, కుటుంబ పోషణను వదిలి, తల్లిదండ్రులు, బంధువులు, సంఘము వెలివేసినను బెదరక, పేదరికమును లెక్కించక పరిశుద్ధాత్మ నడిపింపుతో గ్రామ గ్రామాదులు సంచరించి సంపూర్ణ సువార్త సత్యమును ప్రకటించిన ధైర్యశాలియైన తండ్రికి తనయుడు గనుక ఆ దర్శనమునకు విధేయులై భార్యబిడ్డలతో బయలుదేరి, కఠిన శిలామయమైన హైదరాబాదు మహానగరాన్ని చేరుకొన్నారు.

1978లో బిషప్‌గారు ఇంటర్నేషనల్ క్రిస్టియన్ సెమినెరీవారి డాక్టరేట్ బిరుదు గ్రహీతలు. బిషప్ ఎర్నెస్ట్ గారు, రెవ. సుదర్శన్ జ్యోతి గారు 2010 అక్టోబరులో గోర్డాన్ కాలేజి వారు 'ఎ.జె.గోర్డాన్ మిషనెరీ సర్వీస్ అవార్డ్'ను అందుకొన్నారు. బిషప్‌గారికి 2012లో విజన్ యూనివర్సిటీ వారి గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది. అండమాన్ నికోబార్ దీవులలో వారు చేసిన పరిచర్యలు భారత ప్రభుత్వ గుర్తింపు పొందినవి.

సంతోషంగా ప్రభువు నడిపింపుకు లోబడి,



అబ్రహామువలె వారు బయలుదేరి వచ్చినందు వలన, ప్రభువు జరిగించిన కార్యాలు అద్భుతమైనవి. అవి ఏ ఆర్థిక సహాయంలేనివి. మానవమాత్రులకు సాధ్యమైనవి కావి. తమ జీవితంలో ప్రభువు జరిగించిన అనేక గొప్ప కార్యాలను గూర్చి బిషప్‌గారు ఈ విధంగా వ్రాస్తున్నారు.

"1977లో దేవుడు నాకొక దర్శనము ఇచ్చారు. హైదరాబాదు వెళ్ళి ఒక ఆలయాన్నీ, బైబిల్ కాలేజీని ప్రారంభించమని చెప్పారు. బైబిల్ కాలేజీకి ఆయా రాష్ట్రాలనుండి విద్యార్థులను పిలిచి, తర్ఫీదు ఇచ్చి, మరలా తిరిగి వారి రాష్ట్రాలకు పంపి ఆ ప్రాంతాలలో మన్నా పరిచర్యలను ప్రారంభించమన్నారు.

అప్పటికే మేము ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలోను ఒరిస్సా రాష్ట్రంలోను పని చేస్తున్నాము. దర్శన ఫలితముగా మేము 1978లో హైదరాబాదుకు చేరాము. ఒక ఇంటిని, కొంత స్థలాన్ని కొన్నాము. ఆ ఇంటిలో సంఘం ప్రారంభమయింది. 1980లో బైబిల్ స్కూల్‌కు అనుబంధ సంస్థను కూడా ప్రారంభించి, బైబిల్ కాలేజీని తెరిచాము. రాక్‌చర్చ్ పాస్టర్ల కాన్ఫరెన్సులో అండమాన్ దీవుల్లో పని ప్రారంభించాలని ప్రభువు తెలియపరిచారు. కాన్ఫరెన్సు ఆఖరు దినాన పాస్టర్లకు అండమాను దీవులను గురించి తెలిపి అక్కడికి ఎవరు వెళ్తారు అని అడిగాను. కాని ఎవరూ ఇష్టపడలేదు. ముమ్మారు అడిగాను. జవాబులేదు. కాన్ఫరెన్సు ముగించి ఆశీర్వాదము చెప్పిన తరువాత మరొకమారు అడుగవలెనని ప్రభువు ప్రేరేపించారు. అప్పుడు జాన్‌మార్క్ అనే సేవకుడు లేచాడు. ఇతడు దివిసీమలో ఉప్పెన వచ్చినప్పుడు ఒక చెట్టుని పట్టుకొని వ్రేలాడుచు భార్యాబిడ్డలు కన్నులముందే సముద్రంలోకి కొట్టుకొనిపోవుచుండగా చూచాడు. ఆ విషాదం నుండి తేరుకొని సేవ చేస్తున్నాడు. అతనిని అక్కడికి ఓడలో పంపి, నేనూ, బిషప్ స్పర్జన్ రాజు గారు విమానంలో అండమాన్ దీవులకు వెళ్ళాము. అక్కడ మాకు ఎవరూ తెలియదు. పోర్ట్ బ్లెయిర్‌లో హోటల్‌లో దిగాము.

మాకు ఏం చేయాలో తెలియదు. ఎరిగినవారు ఎవరూ లేరు. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు ఉన్నారా అని వెదికాము. మేము ప్రశ్నించిన వ్యక్తి తెలుగువాడు. తెలుగు వారిని చూపిస్తానని ఒక ఇంటికి తీసికొని వెళ్ళాడు. అది శేషారావుది. అతడు మా పిల్లల ఆశ్రమంలో పెరిగినవాడు. మేము చాలా ఆశ్చర్యపడ్డాము.

శేషారావు అక్కడ తెలుగు వారిని సమకూర్చి కూటాలు పెట్టించాడు. జాన్ మార్క్ కూడా వచ్చాడు. ఆ విధంగా మన్నా మినిస్ట్రీస్ అండమాన్‌లో ప్రారంభమయింది. మేము సంతోషంగా ఇంటికి తిరిగి వచ్చాము.

నాటి నుండి మన్నా మినిస్ట్రీస్ ద్వారా పరిచర్యలు అక్కడ విస్తరించుచున్నవి. ఈనాడు అండమాన్ దీవుల్లో శక్తివంతమైన సంఘము, ఇంగ్లీషు మీడియం స్కూలు ఉన్నవి. పాస్టరు దేవానంద్ రేచెల్‌లు సంఘాన్ని, సంజయ్ కెజియా లిద్దరు స్కూలును నడిపిస్తున్నారు. సునామి వచ్చినప్పుడు అండమాన్, నికోబార్ దీవులలో వేలాదిమంది చనిపోయారు. తల్లిదండ్రులులేని అనాథ బిడ్డలను మేము స్వీకరించి శ్రీకాకుళం, టెక్కలి, పలాస, సోంపేటలలో వారికొరకు ఆశ్రమాలు నిర్మించాము.

కొన్ని సంవత్సరాల క్రితం నేను అమలాపురం



కన్వెన్షన్‌లో "అబ్రహామా నీవు ఎంతవరకు చూడగలవు?" అనే అంశాన్ని గూర్చి ప్రసంగిస్తున్నాను. అప్పుడు పాస్టర్లు తమ మేరదాటి ఎంతవరకు ముందుకు చూడగలరు అనే అంశాన్ని బోధిస్తున్నాను, నేను వారికి ఈ



సవాలు విసరినప్పుడు

"ఎర్నెస్ట్, నీవు ఎంత ముందుకు చూడగలవు?" అని దేవుడు నన్ను సవాలు చేస్తున్నట్లు అనిపించింది.

'ఇండియా కొరకు ప్రార్థించు'

'ప్రభువా నేను ఇండియా కొరకు ప్రార్థిస్తున్నాను గదా!' అని చెప్పాను.

'ఇండియా అంతటి కొరకు ప్రార్థించు! పరిచర్యలు ప్రారంభించు!'

దాని ఫలితమే వెస్ట్ బెంగాల్‌లోని సిలిగురి. నేపాల్ సరిహద్దులలో ఇండియాకు వాయవ్య దిశలోనున్న గేట్‌వే. మాకు ఎవరూ తెలియకపోయినా అక్కడికి వెళ్ళాము. అక్కడ దేవుడు మా కొరకు మనుష్యులను సిద్ధపరిచారు. అక్కడ ఒక స్థలం కొనడం చాలా కష్టం. అయితే ప్రభువు మంచి స్థలమిచ్చారు. ప్రస్తుతం ఒక పిల్లల ఆశ్రమము, ఒక దేవాలయము, ఒక స్కూలును ప్రారంభించాము. మేమొక బైబిల్ కాలేజీని కూడా అక్కడ ప్రారంభించాలని కోరుచున్నాము. బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, చైనాలకు సమీపంలో సిలిగురి ఉన్నది. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార కేంద్రంగా మారబోతున్నది. ఈ చోట వివిధ దేశాల వాణిజ్యం ప్రారంభము కానున్నది.

సిలిగురి తరువాత మేము ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపిస్తున్నాము. ఇప్పుడు మన్నా పరిచర్యలు ఇండియాలో 15 రాష్ట్రాలలో వ్యాపించినవి.



బిషప్ డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానాపల్లి గారు, & రేచెల్ జ్యోతి కొమానాపల్లి గారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో...)

# నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరమగును.

- సామెతలు 10:7



పాస్టర్ కె. సంజీవరావు గారు
IPC చిట్టివలస, విశాఖ ఏరియా పాస్టర్.

## మీరు మరణించినా - మీ సాక్ష్యము సజీవముగానేయున్నది.

దేవుని మాటకు, దేవుని సేవకుని మాటకు లోబడడం అనేది ఎలాగో నేర్పించే మీ విధేయత, దేవుని పరిచర్య కొరకు జీవితాలను త్యాగం చేయుట ఏలాగో క్రియరూపము ద్వారా అనగా తినడానికి తిండి, త్రాగడానికి మంచినీరు ఇంకా కనీస వసతులు ఏమీ కూడా లేకపోయినా గాని **"బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమే"** అనే నినాదముతో మీ జీవిత త్యాగం నేటి తరానికి ఒక అద్భుత మాదిరి.

**"నిజమైన ఆశీర్వాదము అంటే ఇహసంబంధమైన వాటిని పొందుకోవడం కాదు గాని, ఇహసంబంధమైనవాటి నుండి విడుదల పొందుకోవడం"** అనే మీ నినాదము ఓ గొప్ప ఆదర్శం.

అలుపెరగక, రాత్రనక, పగలనక క్రీస్తు సేవలో ఒక క్రొవ్వొతి వలె కరిగిపోతూ, చీకటిలో మగ్గిపోతున్న వేలాదిమందికి క్రీస్తు వెలుగును చూపించి, వందలాది సంఘాలను పురిగొల్పి, దాదాపు 50 కన్నా ఎక్కువ మంది విశ్వాసులను క్రీస్తుయేసు సేవకులుగా తీర్చిదిద్ది, వారిని సేవలో స్థిరపరచిన గొప్ప సేవకులు మీరు.

ఇంత గొప్ప సేవను జరిగించుటలో, మీతో జత పనివానిగా, మీకు అన్ని విషయములలో సహకారినిగా, మీ వెన్నంటే నడిచిన మీ సతీమణి **సువార్తమ్మ** గారు ఎంతో అభినందనీయులని మీరు విడిచి వెళ్ళిన జ్ఞాపకాలను స్మరిస్తూ మీ సతీమణి సువార్తమ్మ గారిని ఈ పరిచర్య సన్మానిస్తుంది.

From PSALMS MINISTRIES

పాస్టర్. సంజీవరావు గారి జీవిత సాక్ష్యం సీరియల్ ప్రకారము గా వచ్చే సంచికనుండి....

---

ప్రార్థించండి - ప్రోత్సహించండి


# 100 మంది సేవకుల ప్రోత్సాహ సదస్సు

12 మార్చి 2022 శనివారం
సమయం ....????

- స్థలం : బేతేల్ చర్చ్, రాజీవ్ కాలని, విశాఖపట్నం.
- పాల్గొనేవారు : అంధులు, వికలాంగులు మరియు ఆర్థక అవసరతలు కలిగిన సేవకులు పాల్గొనెదరు.
- వాక్యోపదేశకులు : అభిషేకించబడిన దైవజనులు.

12న వస్తున్న సేవకులందరికి సాధ్యమైనంత సహాయమందించవలసియుంది, గనుక దయతో ప్రార్థించండి.

---




## కృపాయుగములో విస్తరించే...
# "యేసయ్య కృప"

మూలవాక్యము : 2 తిమోతి 2:1

నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము.

అపో.పౌలు తన ప్రియమైన ఆత్మీయ కుమారుడికి చెబుతున్న మాట క్రీస్తు యేసు నందున్న కృప చేత బలవంతుడవు కమ్మని పురికొల్పుతున్న సందర్భము.

### కృప అనగా నేమి?

**కృపలో బలవంతులము అవ్వడము అనగానేమి?**

అనే విషయాలు కృపాకాలములో నున్న సార్వత్రిక సంఘమైన దేవుని బిడ్డలు అని చెప్పుకుంటున్న విశ్వాసులు, సేవకులు, నాయకులు, అనగా యేసు రక్తములో కడుగబడిన దేవుని బిడ్డలందరు తెలుసుకోవలసిన సత్యము.

**కృప అనగా మానవశక్తికి మించిన దైవికమైన అసాధారణమైన శక్తితో మన జీవితములలో సాధ్యము కానివి మరియు మానవ కనుదృష్టికి అసాధ్యమైన పరిస్థితులను తారుమారు చేసి దైవీకమైన అసాధారణమైన శక్తితో సుసాధ్యము చేసి ఆశ్చర్యమైన కార్యాలు జరిగించేదే దేవుని కృప.**

**ఉదా:-** ఒక తోటలో పనిచేసే ఒక స్త్రీని రాజు చూసి ఆమెను ఆ పట్టణపు రాణిగ చేసుకొని ఆమెను సింహాసనము మీద కూర్చుండబెడితే, ఆమె జీవితములో ఆమెకు సాధ్యము కాని ఆ కార్యము రాజు చూపించిన దయ ద్వారా ఆమె పట్టపు రాణిగా మారి ఉన్నత స్థితిని పొందగల్గింది.

ఆలాగుననే మన జీవితములలో దేవుని రక్షణ ప్రణాళిక **(ఎఫెసీ॥ 2:7,8)** కృప చేత మీరు రక్షింపబడియున్నారు. క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను. మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు దేవుని కృపావరమే.

అనగా మన రక్షణ అనేది ఆయన మహా ప్రేమచేత, ఉచితమైన కృప చేతను మనకు లభించింది. అనగా ఒక అన్యుడు రక్షింపబడక మునుపు కృప వేరు, రక్షింపబడిన తరువాత కృప వేరు. **(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

---

# జె.సి.హోమ్ JCHOME

JESUS COMFORT HOME TRUST

ఆశ్రమములో పిల్లలకు మీరు సహాయపడగోరితే...

మీ కుటుంబములో అలాగే మీ స్నేహితుల, బంధువుల ఇంట్లో జరిగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, పదవీ విరమణ వంటి ఏ శుభసందర్భములోనైనా పిల్లలకు ఆ రోజు స్నాక్స్, భోజనం లేదా మీకు నచ్చిన రీతిలో సహాయము అందించి, ప్రోత్సహించుటకు

స్వాగతం పలుకుతుంది "జె.సి.హోమ్"

నిత్యవసరములను ప్రేమతో అందించి
**ప్రోత్సహించుటకు ప్రేమపూర్వక ఆహ్వానం**

- రైస్, ఆయిల్, కూరగాయలు.
- ఎగ్స్, ఫిష్, చికెన్, డాల్స్.
- స్నాక్స్, సోప్స్.
- స్కూల్ యూనిఫామ్స్, బుక్స్ & ఫీజులు.

మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, ఎ.కె.సి.కాలని, విశాఖపట్నం-11.
888 518 3338, 888 538 3338

---

నీ సంపాదన అంతయు యిచ్చి బుద్ధి సంపాదించుకొనుము.
దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును. - సామె॥ 4:7-8

# BIBLE BOOK SHOWROOM
# బైబిల్ బుక్ షోరూమ్

- అన్ని రకాల బైబిల్స్
- పెద్ద అచ్చు
- తెలుగు - ఇంగ్లీష్
- డబల్ కలర్, కటింగ్
- కొరియా బైబిల్స్ మరియు
- అన్ని భాషల బైబిల్స్
- చరిత్ర గ్రంధాలు
- ఆధునిక బైబిల్ గ్రంధం ఇంకా మరెన్నో వెరైటీస్.
- ద్రాక్షారసం బాటిల్స్, ట్రేస్, గ్లాసెస్, జగ్స్
- బ్రెడ్ పాకెట్స్
- బ్రెడ్ బౌల్స్

లతా హాస్పిటల్‌కి - వరుణ్ బజాజ్‌కి మధ్య,
పాత గాజువాక, విశాఖపట్నం-26.
8885183338, 8885283338

*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*
*Printing : RATNA OFFSET PRINTERS.*